మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 156 | కర్నూలు | శనివారం, ఆగస్టు 16, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

ఎపికి పెట్టుబడుల వెల్లువ
గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం
గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది
పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది
రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం
40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు





విజయవాడ,ఆగస్ట్15 ): గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం..

# ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

..కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి టి.జి భరత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్.యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ 9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి టెంకాయకొట్టి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జీరో ఫేర్ టికెట్‌ను మహిళలకు అందజేశారు. బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు బస్సులోనే ప్రయాణించారు. అంతకుముందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ముందునుండీ చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీనాడే ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ఉచితంగా సందర్శించవచ్చన్నారు. దీంతో పాటు ఉద్యోగాలు, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఇతర ప్రాంతాలకు ఉచితంగా వెళ్లి అధ్యయనం చేయొచ్చన్నారు. వీటన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ దేశంలోని పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే భయపడిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ సింగపూర్ పర్యటన ద్వారా మళ్లీ ఏపీకి సహకరించేలా కృషి చేశామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఇష్టానుసారంగా మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని టి.జి భరత్ హితవు పలికారు. లేదంటే భవిష్యత్తులో ఇంతకంటే దారుణంగా పడిపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు వయస్సును ఉద్దేశించి మాట్లాడటం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇందుకోసం మొత్తం 270 బస్సులు కేటాయించినట్లు చెప్పారు.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

మహిళా సాధికారితకు బాబుపెద్దపీట
చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా
స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్



విజయవాడ,ఆగస్ట్15( : అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు-పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20–25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు–చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు–, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021–24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






మంత్రాలయం,ఆగస్టు15, (శ్రీచక్ర ): నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం మండలంలో 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంచాల సింగిల్ విండో చైర్మన్ మాధవరం ఎన్.రామకృష్ణ రెడ్డి , విద్యా కమిటీ చైర్మన్ మద్రి నరసింహులు తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు. స్కూల్ చైర్మన్ మద్రి నరసింహులు మాట్లాడుతూ వర్షం వస్తే పాఠశాల అంతా బురదమైనంగా ఉంటుందని పాఠశాల రహదారికి గరుసు ,లేక సీసీ రోడ్డు వేయాలని సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి దృష్టి కి తీసువెళ్ళారు. స్పందించిన ఆయన నా సొంత ఖర్చులతో త్వరలోనే పాఠశాల రహదారికి గరుసు , విద్యార్థులకు తాగునీటి, వేదికకు మరమ్మతులు చేయిస్తానని , క్రీడాకారులకు కూడా క్రీడా కిట్లు త్వరలోనే అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ ఆటల పోటిలలో గెలుపొందిన విజేతలకు టీడీపీ నాయకులు ఎన్. రామకృష్ణ రెడ్డి చేతుల మీద గా విద్యార్థులు బహుమతులు అందజేశారు. అంతకు ముందు మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి, స్కూల్ చైర్మన్ మద్రి నరసింహులుకి ప్రధానోపాధ్యాయులు హంపయ్య శాలువా కప్పి , పూలమాలలు వేసి సత్కరించారు. అలాగే మండలంలోని మాధవరం , వగరూర్ , చిలకలడోణ , సూగురు , రచ్చుమర్రి , గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప , ఎంపిటిసి నక్కి వెంకటేష్ , టీడీపీ నాయకులు వరదరాజు ,అశోక్ రెడ్డి , కంసాలి నరసింహులు , రాఘవేంద్ర , పవన్ కుమార్ , మద్రి శివకుమార్ రాజన్న ,, సొసైటీ అధికారులు తెర్నికల్ ఖాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య , ఉపాధ్యాయులు విఠోబరావు , వ్యాయమ ఉపాధ్యాయులు నరసింహులు , రవీంద్ర , ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి టి.జి.భరత్







కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి పరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుండి గౌరవ వందనం రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ శుక్రవారం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై మంత్రి టీజీ భరత్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంతో మంది త్యాగ ఫలితమే స్వాతంత్ర సమరయోధుల ఫలితం

**ఎమ్మిగనూరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు,**
**– పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**









ఎమ్మిగనూరు, ఆగస్టు,15 (శ్రీ చక్ర ):ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండా పతా కావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని మన భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రఖ్యాతి గాంచిన దేశంలోని ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ కరంబరించిన ఉద్యోగులకు వారు సర్టిఫికెట్లను అందజేశారు.

## హైదర్ చంద్ ప్లాజా అపార్టుమెంట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న హైదర్ చాంద్ ప్లాజా అపార్టుమెంట్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అపార్మెంట్ వాసులు అందరు కలిసి హైదర్ చంద్ ప్లాజా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకా ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు సలీం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ సలీం, వైస్ ప్రెసిడెంట్ దినకర్, సెక్రెటరీ యూసఫ్, జాయింట్ సెక్రటరీ వీణరెడ్డి, ట్రెజరర్ రంజిత్ , సభ్యులు మధు, నాగదేవమ్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా 79వస్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు, రెపరెపలాడిన మువ్వన్నెల జెండా,





ఎమ్మిగనూరు ,ఆగస్టు, 15 ( శ్రీ చక్ర ) :- ఎమ్మిగనూరు పట్టణంలోనీ వీవర్స్ కాలనీలో శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ రాజేష్ శుక్లాజి ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న, ఆంధ్రప్రదేస్ వైస్ చైర్మన్ శ్రీ రామ విద్యాని కేతన్ ప్రధానోపాధ్యా యులు చాయ విటోబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశము అవినీతిరహిత దేశముగా మార్చాలన్నదే డాక్టర్ రాజేష్ శుక్లాజి ఉద్దేశం అన్నారు. భారత దేశము ప్రపంచ దేశాలలో అభివృద్ధి చెందిన దేశంగా అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, బాల గంగాధర్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా అలవర్చుకోవాలి డాక్టర్

**మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



ఆదోని, ఆగస్టు 15(శ్రీచక్ర): బాల్యం నుండే దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మరియు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖఆధ్వర్యంలోఆదోనిమండలం, సలకల కొండ గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులు నుండి జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజా మరియుకుంకుమార్చనకార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమద్రామాయణం ద్వారా స్వర్గం కంటే జన్మభూమి గొప్పదన్న శ్రీరామచంద్రుడి యొక్క హితబోధను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలుప్రతాప్ రెడ్డి, ఆదినారాయణ, కృష్ణ చైతన్య రెడ్డి,చిన్ననర్సిరెడ్డి,నల్లన, పూజారివెంకట రాముడు, నల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఖాసీం, గోవిందు, ఉరుకుంద, హనుమంత రెడ్డి, ఈరన్న, చిన్న పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ మంచాలమ్మకు జాతీయ జెండాతో ప్రత్యేక అలంకరణ

మంత్రాలయం, ఆగస్టు 15,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక అలంకరణ చేశారు. శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శ్రీ మంచాలమ్మకు విశేష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి జాతీయ జెండాతో పాటు ప్రత్యేక పుష్పాలతో కమనీయంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆదిపరాశక్తి మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని శ్రీ మూల రామ దేవతల పూజల్లో పాల్గొన్నారు.



# జిల్లా కోర్టులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కర్నూల్ లీగల్, ఆగష్టు 15 (శ్రీ చక్ర ): కర్నూల్ లోని జిల్లా కోర్టు ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి జాతీయ జెండాని ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులు ఫ్రీ లీగల్ సర్వీసెస్‌ను సద్వినియోగం చేసుకోండి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి





కర్నూలు లీగల్, ఆగస్టు 15 (శ్రీ చక్ర ): మాజీ సైనికులు లీగల్ సర్వీసెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి అన్నారు. శుక్రవారం కర్నూల్ లోని జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్లినిక్ నందు న్యాయవాది మరియు ప్యారా లీగల్ వాలంటీర్ లు ఉంటారని, వీరు మాజీ సైనికులకు చట్టభద్ధమైన సమస్యలు ఉంటే వాటికీ ఉచితంగా న్యాయాన్ని అందిస్తారని తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ మాజీ సైనికులందరు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.ఆర్. రత్న రూత్, న్యాయవాది హేమలత రెడ్డి, ప్యారా లీగల్ వాలంటీర్ మధు సుధన్, మాజీ సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు.

## కర్నూలు రేంజ్ డిఐజి, ఎస్పీల క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ రత్న ప్రకాష్, డీఐజీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.×జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు హనుమంతయ్య , ఖాజావలి, వేణుగోపాలరాజు, రంగయ్య, ఎస్పీ సిసి సాకేత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మఠానికి రూ. లక్ష విరాళం

మంత్రాలయం , ఆగస్టు 15, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన మంజునాథ్ అనే భక్తుడు రూ. లక్ష రూపాయల విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. శ్రీ మఠం లో జరిగే సంపూర్ణ సేవా కొరకు వినియోగిస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. అనంతరం వారు పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఆశీస్సులు పొందారు.



# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు









కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు, కెజిబివి, కృష్ణగిరి, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రివర్యులు టీజీ భరత్ , కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను లను అందజేశారు. అదే విధంగా మంత్రివర్యులు ప్రత్యేకంగా ప్రకటించిన క్యాష్ ప్రైజ్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజిబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థిని, విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి మంత్రివర్యులు, కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా అందజేశారు

# స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం చేసిన రాష్ట్ర మంత్రి టి.జి.భరత్

కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేస్తూ వారు చేసిన త్యాగాలను తలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్ వ్యాఖ్యానించారు. జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్రంలో పాలు పంచుకున్న సమరయోధుల వారసులను రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ స్వాతంత్ర సమరయోధంలో పాలు పంచుకొని వారి జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల వారసులను సన్మానించుకోవడం మన భాద్యత అన్నారు. సన్మానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల వివరాలు గుర్రం జైపాల్ రెడ్డి కెవిఆర్ గార్డెన్, కర్నూలు. ఉమాదేవి, సర్దార్ బుచ్చి బాబు, నాగప్ప వీధి, కర్నూలు. ఎం.సి.ఎంకమ్మ, ఎం.సి.శుభకర్, చిన్నా మార్కెట్, కర్నూలు.





ఎస్.డి.నరేంద్ర ప్రసాద్, ఎస్.డి.నారాయణ రావు, కర్నూలు టౌన్. ఎల్.సరోజమ్మ,ఎల్.సంజీవ రెడ్డి, కర్నూలు డి.రాధాకృష్ణ మూర్తి, బ/నీ డి.చెన్నయ్య, బాలాజీ నగర్, కర్నూలు. ఎస్.ఐ.భాష బియబాని, బ/నీ ఎస్ఎంకే.బియాని, జర్నలిస్ట్ కాలనీ, కర్నూలు. కల్నల్ ఐఎస్.సయీద్, శిల్పా సింగపూర్ టౌన్ షిప్, కర్నూల. కే .చంద్రకాంత్, బ/నీ.తుక్కోజి రావు, బండిమెట్ల, కర్నూలు. వీరిని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు.

## హైదర్ చంద్ ప్లాజా అపార్టుమెంట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు







కర్నూలు, ఆగస్టు 15 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న హైదర్ చాంద్ ప్లాజా అపార్టుమెంట్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అపార్ట్మెంట్ వాసులు అందరు కలిసి హైదర్ చంద్ ప్లాజా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకా ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు సలీం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ సలీం, వైస్ ప్రెసిడెంట్ దినకర్, సెక్రెటరీ యూసఫ్, జాయింట్ సెక్రటరీ వీణరెడ్డి, ట్రెజరర్ రంజిత్ , సభ్యులు మధు, నాగదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వాడ వాడలా పంద్రా ఆగస్టు వేడుకలు





మంత్రాలయం, ఆగస్టు 15,(శ్రీచక్ర ) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను వాడ వాడలా ఎగురవేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఎంపీపీ వై. గిరిజమ్మ వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి తో కలిసిగాంధీజీ, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి పోలీస్ స్టేషన్ లో సిఐ రామానుజులు , పంచాయతీ కార్యాలయంలోని పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, జీనియస్ గ్లోబల్ స్కూల్ , వైష్ణవి విద్యానికేతన్ , పరిమళ విద్యానికేతన్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాంధీజీ,భారతమాత చిత్రపటాలకు పూలమాలలువేసి , జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో , ఎంపీడీఓ నూర్జహాన్ ,డిప్యూటీ తహశీల్దార్ గురురాజ్ రావు , ఎస్ఐ శివాంజుల్ , వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మండల అధికారులు , పాఠశాల ఉపాధ్యాయులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ రామాంజులకు అవార్డు

మంత్రాలయం, ఆగస్టు 15, (శ్రీచక్ర) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సీఐ రామాంజులకు శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మంత్రాలయంలో దొంగ తనం కేసులను ఛేదించి విషయంలోనూ, హత్య కేసులో ముద్దాయులను చేయడం లోనూ, శాంతి భద్రతలు అదుపు చేయటంలోను, మంత్రాలయంలో ఏడు రోజుల పాటు జరిగిన శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్త ఆరాధన మహోత్సవాలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా సీఐ రామాంజులు సేవలను గుర్తించి ఆయనకు కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



# ఉత్తమ తహసిల్దార్ గా అవార్డు అందుకున్న ఏ.శేషఫని,



ఎమ్మిగనూరు, ఆగస్టు, 15( శ్రీ చక్ర ):- ఎమ్మిగనూరు మండల నూతన తహశిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఏ.శేషఫణి వారి విశిష్ట సేవలను గుర్తించి, ప్రజలకు ఎల్లవేళలా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ తమ విశిష్ట సేవలను గుర్తించి ఉత్తమ తహశిల్దారుగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ.భరత్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు



కోట ఆగస్టు 15 (శ్రీ చక్ర): కోట మండలం విద్యానగర్ కొత్తపాలెం రోడ్డు లోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం 79 వ స్వాత్రంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని కరస్పాండెంట్ నీలం. సురేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.అనంతరంకరస్పాండెంట్ నీలం.సురేందర్ రెడ్డి జాతీయ జెండా ను ఎగరవేసి అందరికి జాతీయజెండా ప్రాముఖ్యతను తెలియజేశారు.అదేవిధంగా ఆగస్టు 15వ తేదీ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి మనమంతా ఇక్కడ సమావేశమయ్యామని తెలియజేశారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆగష్టు 15 1947న, భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వతంత్రమైందిఅని అయన అన్నారు.మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు మన దేశస్వేచ్ఛ కోసం తమజీవితాలను త్యాగంచేశారని,స్వాతంత్ర్య దినోత్సవం భారతదేశ జాతీయ పండుగఅని అయన అన్నారు.స్వేచ్ఛా దేశంలో జీవించడం మన అదృష్టంఅని తెలియజేశారు.భారతదేశం అత్యుత్తమ దేశం,మనం ఎల్లప్పుడూ మన దేశాన్ని గౌరవించాలన్నారు.విద్యార్థిని, విద్యార్థులకు కేక్,శాకలేట్ లు పంచిపెట్టారు. విద్యార్థులు వలు రకాల సాంస్కృతిక ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జెండా ఊపి మహిళల ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఇక మహిళలు ఉచితంగా రాష్ట్రమంతా ప్రయాణించవచ్చు:ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు,ఆగస్టు15(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు లో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అట్టహాసంగా ప్రారంభించారు.శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు బస్సులో రాయితీ (జీరో) టికెట్టును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందజేశారు.అనంతరం మహిళల ఉచిత ఆర్టీసీ బస్సుకు పూజలు అనంతరం ఎమ్మెల్యే జండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల మేరకు స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ పథకం ద్వారా మహిళలు ఐదు రకాల బస్సు సర్వీసులలో రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అలాగే ఇప్పటికే పెన్షన్ పెంపు,తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం మహిళలకు, అన్నదాతలకు పెద్దపీట వేస్తుందని,ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం తహశీల్దారు రాజశేఖర్,ఎంపీడీఓ త్రివిక్రమ్,ఇతర శాఖల అధికారులు,ప్రజాప్రతి నిధులు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య,తదితరులు.

# మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,







ఎమ్మిగనూరు, ఆగస్టు, 15( శ్రీ చక్ర ):-ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మహిళా అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతుందని, ఇందులో భాగంగానే ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత బస్ పథకాన్ని ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. 5 రకాల (పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్) బస్సుల్లో మహిళల? ఆర్టీసీ కండక్టర్లుగా మొదటగా తీసుకున్నది మన టిడిపి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పులివెందుల ప్రజలు 30 ఏళ్ల తర్వాత ఓటు హక్కును వినియోగించుకున్నారని, పులివెందులకు నిజమైన స్వతంత్రం వచ్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ, మరోపక్క రాష్ట్ర అభివృద్ధి చేసుకుంటూ పాలన కొనసాగుతుందని ఇలాంటి ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.టెక్స్ టైల్ పార్క్ సందర్శన ఎమ్మిగనూరు మండల పరిధిలోని నిర్మితమవుతున్న టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని ఉచిత బస్సులో మహిళలకు తీసుకెళ్లి ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

-భవిష్యత్తులో పులివెందలను కూడా కైవసం చేసుకుంటాం
-స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం
-- ఎమ్మెల్సీ బీటీ నాయకులు , టిడిపి జనసేన పార్టీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి , బి లక్ష్మన్న





మంత్రాలయం, ఆగస్టు 15,(శ్రీచక్ర ) : ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని కర్నూలు జిల్లా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి బి లక్ష్మన్న అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో కర్నూలు ఎమ్మెల్సీ బిటి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మంచాల సింగిల్ విండో చైర్మన్ రామకృష్ణ రెడ్డి, రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీలకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంలో భాగంగా స్త్రీ శక్తి పథకం పేరుతో ఉచిత బస్సులు వదలడం చాలా సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. 30 ఏళ్లుగా పులివెందులలో అరాచక పాలన సాగిందన్నారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో వైకాపా పార్టీకి డిపాజిట్ కూడా రాలేదన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి పోటీ చేస్తున్న పులివెందులను కూడా కైవసం చేసుకుంటామన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ సంబంధించిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ బస్సులలో స్త్రీ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ఒకటే కాదు హామీ ఇవ్వని మరెన్నో పథకాలను చంద్రబాబు అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పల్లెపాడు రామిరెడ్డి, చావిడి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మంత్రాలయం టీడీపీ టౌన్ ఇన్చార్జి వరదరాజు, ఎంపిటిసి సభ్యులు మేకల వెంకటేష్, హైస్కూలు చైర్మన్ మద్రి నరసింహులు ,మంచాల సొసైటీ డైరెక్టర్లు డిసి తిమ్మప్ప , చాపల నాగేష్ , కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ ఆర్ లక్ష్మయ్య ,మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య ,చావిడి వెంకటేష్ , మంత్రాలయం టీడీపీ నాయకులు కంసాలి నరసింహులు , రాఘవేంద్ర, మద్రి శివకుమార్ , నాలుగు మండలాల ముఖ్య నాయకులు ముత్తురెడ్డి , బసల దొడ్డి ఈరన్న , టిప్పు సుల్తాన్ , వెంకటపతి రాజ్ ,కార్యకర్తలు ఆర్టీసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





హైదరాబాద్, ఆగస్టు 15 (శ్రీచక్ర): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ మహా నగరం, కింగ్ కోటిలో ఉన్న " తెలంగాణ సరస్వతి పరిషత్ " లో జాతీయ చైర్మన్ డా, కొప్పుల విజయ్ కుమార్ సమక్షం లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ అడ్వకేట్, ల్యాండ్ ఎక్స్పర్ట్ , తెలంగాణ అగ్రికల్చర్ మరియు ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు యం. సునీల్ కుమార్ (భూమి) , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మత్తయ్య , దళితరత్న యస్. రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ & హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణ హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ కదారి రమేష్ , హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమి సునీల్ కుమారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం , అనగారిన వర్గాల కోసం ప్రతి ఒకరు నిరంతరం కృషి చేయాలన్నారు. రైతు లేనిదే మనకు అన్నం లేదు అన్నారు. రైతన్నకు అండగా, శ్రమ జీవికి తోడుగా వారి హక్కుల పరిరక్షణ కోసం మనము అందరం పని చేయాలని పిలుపునిచ్చారు. డా హిప్నో పద్మ కమలాకర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవత్వానికి ప్రతిక గా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అందరికీ మార్గదర్శకంగా ఉంటున్న డా కొప్పుల విజయ్ కుమార్ గారికి మరియు వారి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. సమాజం లో రేపటి వెలుగుల కోసం డా. కొప్పుల విజయ్ కుమార్ గారు ఒక అడుగు ముందుకు వేస్తే అయిన వెనుక వేలాది మంది అడుగులు పడుతున్నాయని తెలిపే ఓగొప్పామంచి సందేశాత్మకమే ఈ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అని కొనియాడారు. న్యాయవాది కదారి రమేష్ మరియు చీఫ్ అడ్వైసర్ డా .మార్గం విజయ్‌పటేల్ మాట్లాడుతూ డా.బి. ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం మానవ హక్కుల పరిరక్షణ కోసం మన కొప్పుల విజయ్ కుమార్ గారి అడుగుజాడల్లో ఎంతోమంది నడవడం అభినందనీయం అన్నారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా నేడు హైదరాబాద్ లో ముందస్తు వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానవ హక్కులు వాటి పరిరక్షణ మరియు భారత రాజ్యాంగం, విలువలు, ఉపయోగాలు గురించి వివరించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు స్నేహిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు, నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు, ముఖ్య కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్, నేషనల్ బోర్డు డైరెక్టర్ కె. రవిబాబు, తెలంగాణా జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, రాష్ట్ర సమాచార హక్కు చట్ట విభాగం చైర్మన్ డా. సాప పండారి, డైరెక్టర్ మాలేపు నారాయణ, జాయింట్ డైరెక్టర్ బి. సుధాకర్, కె మధుకర్, కె. ఆదినారాయణ, కొప్పుల మనోజ్ కుమార్, పలువురు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తిరుపతి,ఆగస్టు 15(శ్రీచక్ర):నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మేయర్ డాక్టర్ శిరీష త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.కమిషనర్ ఎన్.మౌర్య,డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ,ఆర్.సి.మునికృష్ణ,కార్పొరేటర్లు ఎస్.కె.బాబు,నారాయణ, నరేంద్ర, శైలజ,రేవతి,కాంచన,అధికారులు పాల్గొని జెండా వందనం చేశారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈసందర్భంగామేయర్మాట్లాడుతూఎంతో మంది మహనీయుల త్యాగాల వలన మనకు స్వాతంత్రం వచ్చిందని అన్నారు.వారిని స్మరించుకుంటూ మన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. కష్టపడే తత్వం, సాయం చేసే గుణం.కలిగి ఉండాలని అన్నారు. మన పూర్వీకుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మన దేశాన్ని అభివృద్ధి చేసేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు.కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గొప్ప గొప్ప మహానుభావులు పలు చోట్ల పోరాటాలు చేయడం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నామని అన్నారు. ప్రతి ఉద్యోగి ఎప్పుడూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. 2047 కు పేదరికం లేకుండా చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్,మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్,రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర,డి.ఈ.లు, ఏసీపీలు,నగరపాలక సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కులాల వివక్ష, అసమానతలు ఇంకా కొనసాగడం బాధాకరం : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ : స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా దేశంలో కులాల వివక్ష అసమానతు కొనసాగడం బాధాకరమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురువేసి మాట్లాడారు.ఎంతో మంది మహనీయుల త్యాగాలతో స్వాతంత్రము వచ్చిందని, ఆర్థికంగా, సామాజికంగా అందరు అభివృద్ధి చెందాలని వారు కోరుకున్నారని అయితే ఇంకా అత్యాచారాలు, వరకట్న వేధింపులు, కులాల వివక్ష, అసమానతలు కనిపిస్తుండడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందని అన్నారు. మనకంటే చిన్న చిన్న దేశాలు ఆర్థికంగా అభివృద్ధి అవుతున్నాయి. దేశం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు.స్వదేశీ వస్తువులను వాడాలి. ఇతర దేశాల నుంచి వచ్చిన వస్తువుల కొనుగోలు తగ్గించాలని సూచించారు. భారత దేశంపై ఆధారపడి చాలా దేశాలు ఉన్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందని గుర్తు చేశారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ ఇచ్చినట్టే స్థానిక సంస్థల్లో కూడా వారికీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి గణేష్, అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, నవకాంత్, రామలక్ష్మణ్, అన్వార్ పాష, నరేందర్, మోసిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటవిక రాజ్యంలో ఉన్నట్లుగా ఉంది...

### మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



ఆత్మకూరు.ఆత్మకూరు. ఆగస్టు 15. శ్రీ చక్ర.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో టీడీపీ గుండాలు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నాయకుడు వేల్పుల రాముపై నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓ శాసనమండలి సభ్యుడికి పోలిసుల నుండి కనీస రక్షణ లేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటి. ఎమ్మెల్సీకి పోలిసులు కనీస భద్రత కూడా కల్పించలేరా, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ భయాందోళనలకు గురిచేసి గెలవాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, ఎన్నికల స్వేచ్ఛను పొగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పోలిసులు కేసు నమోదు చేసిన వారిని అరెస్ట్ చేసి విచారించి నిజానిజాలు తేల్చాలన్నారు.

## సంగం మండల తహసీల్దార్ సోమ్లా నాయక్ కు ఉత్తమ సేవా పురస్కారం



సంగం ఆగస్టు 15. శ్రీ చక్ర. విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు గాను ఆగస్టు 15న నెల్లూరు పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలో సత్కారం జిల్లా కలెక్టర్, ఎస్పీ సమక్షంలో ప్రశంసా పత్రం అందజేత రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ చేతుల మీదుగా అవార్డు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన సంగం మండల ప్రజలు.

## సెయింట్ మేరీస్ చైతన్య విద్యాసంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






రామచంద్రపురం, ఆగస్టు 15( శ్రీచక్ర) రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెయింట్ మేరీస్ చైతన్య విద్యాసంస్థ అధినేత లంకా కేరి చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కరస్పాండెంట్ లంక విజయ్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం అని కొనియాడారు. జాతీయ సమైక్యతే మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీ చైతన్య హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత కుమారి, ప్రైమరీ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ భారతి, బేబీ రాణి,రత్న మాధురి, సురేందర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాధలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





రామచంద్రపురం ఆగస్టు 15 ( శ్రీ చక్ర) రామచంద్రపురం మండలం హసన్ బాద దినోత్సవ వేడుకలు గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ వార్డ్ సభ్యులు కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమానంగా అందాలనే సదుద్దేశ్యంతో మన పాలకులు పరిపాలిస్తున్నారని,దేశ సమైక్యత కోసం అందరూ కృషి చేయాలని సర్పంచ్ కోరారు,అనంతరం జరిగిన గ్రామసభలో ప్లాస్టిక్ ను నివారించి,పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని,డైలీ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా గుడ్డ సంచులు వాడడం అలవర్చుకోలాని,తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు.గ్రామ సచివాలయంలో మొక్కలను నాటారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉప సర్పంచ్ నీల గంగా భవానీ, చింతపల్లి రాంబాబు, వీరబాబు,పాండు రంగారావు,పీఏసిఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,నీటి సంఘం సభ్యులు బొల్లం సత్తిరాజు, యేరుబండి చిన సత్యనారాయణ,రావుల రాజు,పంచాయితీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు సచివాలయం ఇతర సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కాజులూరు, ఆగస్టు 15( శ్రీచక్ర)79వ స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకుని కాజులూరు మండల పరిధిలో ప్రభుత్వ ,ప్రభుత్వేత్వేతర కార్యాలయాల్లో ఆయాచోట్ల త్రివర్ణ పథకాన్ని ఎగరవేసే స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ కార్యాలయాల్లో వద్ద ఇటివల నూతనంగా నియమించిన చైర్ పర్సన్లు, గ్రామ సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే ఎంపీడీవో ,తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర వేడుకలు జరుపుకున్నారు.అదేవిదంగి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పథకం ఎగరేసి ఘనంగా నిర్వహించారు. మండలపరిధిలో మొత్తం మీద స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆయా చోట్ల స్వాతంత్ర వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు తదితరులు ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా కోలంకలో వింగ్స్ స్కూల్ వద్ద జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బొండా వెంకట నరసింహా నాయుడు, జగన్నాధగిరి పిఎసిఎస్ వద్ద కొండమూరు సత్యనారాయణ, కాజులూరు పిఎసిఎస్ వద్ద యాళ్ళ వెంకటరమణ, ఆయా చోట్ల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## హసన్ బాధ చేనేత సహకార సంఘంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

### చేనేత మిత్ర వరదరాజులకు సత్కారం





రామచంద్రపురం, ఆగస్టు 15( శ్రీచక్ర)79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హసన్ బాధా చేనేత సహకార సంఘం లో ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా కో–ఆపరేటివ్ సీనియర్ ఆడిటర్ జల్దాని అప్పారావు పాల్గొన్నారు. చేనేత కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు.తొలుత దివంగత చేనేత నాయకులు "చేనేత బంధు" విరూపాక్షం కాంస్య విగ్రహానికి పూలమాలతో ప్రారంభమై నది. ముఖ్యఅతిథిగా వచ్చిన కో–ఆపరేటివ్ ఆడిటర్ అప్పారావు పతాకావిష్కరణ చేయగా సంఘ సభ్యులు విద్యార్థుల హర్షద్వానాల మధ్య భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో ఒరెత్తించారు. విద్యార్థులు జాతీయ గీతాలు పాడారు, పిల్లలకు మిఠాయి పంచారు. తదుపరి సభలో హసన్ బాధ చేనేత సహకార సంఘం గురించి ఆడిటర్ అప్పారావు వివరించడం జరిగింది. ఇలాంటి సంఘాలు జిల్లాలో అరుదుగా ఉంటాయని అప్పారావు కొనియాడారు. తదుపరి బండారు లంక వాస్తవ్యులు పుత్సల వరదరాజులు కు సంఘ సభ్యులచే ఘనంగా సన్మానించబడి "చేనేత మిత్ర" బిరుదుతో సత్కరించారు. మాజీ చైర్మన్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ చేనేతలలో నాయకత్వాన్ని పెంపొందించడానికి మాజీ అధ్యక్షులు విరూపాక్షం పేరుతో ప్రతి ఏటా ఆయన జయంతి ని పురస్కరించుకొని ఒకరికి చేనేత మిత్రతో సత్కరించడం జరుగుతుందని చేనేతలలో నాయకత్వం చాలా పెరగవలసి ఉందని సత్య ప్రకాష్ అభిప్రాయపడ్డారు .సన్మాని గ్రహిత వరదరాజులు మాట్లాడుతూ విరూపాక్షం గారు లేని లోటు ఇప్పుడు చేనేతలో చాలా స్పష్టంగా కనబడుతుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యతగా పెట్టుకున్నందుకు కమిటీని వరదరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ మేనేజర్ ధనరాజు ,బట్ట శ్రీను, గంగాధరం, శ్రీనివాసరావు ,సూరన్న, వెంకటేశ్వరరావు నమశ్శివాయ, వివిఎస్ త్రీమూర్తులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగి సాయి రవితేజ కు ప్రశంసా పత్రం



భీమవరం ఆజ్ 15 శ్రీ చక్ర 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ భీమవరం పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పులి సాయిరవితేజ కు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి టి.నాగేశ్వరరావు, సహాయ పౌర సంబంధాల అధికారి కె.సత్యనారాయణ రాజు, సీనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు, ఆర్.ఎ డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ వై.రత్నాకర్, పి వీరభద్రం, జే.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రామచంద్రపురం, ఆగస్టు 15( శ్రీచక్ర) రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మోడరన్‌విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం అని కొనియాడారు. జాతీయ సమైక్యతే మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతదేశం సూపర్ పవర్ గా అవతరించడం తథ్యమన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతములు.





భీమవరం ఆగస్టు 15 శ్రీచక్ర పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేసిచేసి ఉన్న...ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతములు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ నిర్వహించారు. 1000 మంది మహిళ భక్తులు ఈ వ్రతములో పాల్గొన్నారని మరియు వ్రతములో పాల్గొన్న మహిళ భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి పుట్టింటి వారు మెంటే వంశస్తులు చీరలు బహుకరించారు. 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

## నరసాపురం కోర్టు ప్రాంగణంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు





భీమవరం /నరసాపురం, ఆగస్టు 15 శ్రీ చక్ర 79 స్వాతంత్ర దినోత్సవం సదర్భంగానరసాపురం కోర్టు ప్రాంగణంలో 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వాసంతిముందుగాజాతిపిత మహాత్మా గాంధీజీ , రాజ్యాంగ పితామహుడు డాబి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోన్యాయమూర్తులు ఆర్. వరలక్ష్మి, ఎస్. రాజ్యలక్ష్మిబార్ అసోసియేషన్ అధ్యక్షులు బూసి విశ్వేశ్వరరావు, జనరల్ సెక్రెటరీవెన్న సూర్యప్రకాశరావు, పరిపాలనాధికారి డి . నాగేశ్వరరావు, న్యాయవాదులు, పోలీసులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు

## లక్ష గాజులతో శ్రీపుంతలో ముసలమ్మ అమ్మవారికి అలంకరణ

భీమవరం ఆ 15 శ్రీచక్ర భీమవరం 24వ వార్డులోని రామాయణం సుబ్బన్నతోటలో వేంచేసి ఉన్న శ్రీపుంతలో ముసలమ్మ అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా సుమారు లక్ష గాజులతో అలంకరణ చేశారు. ముందుగా అమ్మవారికి అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా సేవకులు లలిత సహస్ర పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శ్రీమంతుల శ్రీను, యాతం జగన్నాథం, కోమటి వెంకటరమణ, యాతం అర్ధనారీశ్వరరావు, రామాయణం శివ బాబు, అధికారి వెంకన్న, మహిళా సేవకులు శ్రీమంతుల విజయలక్ష్మి, నాగు, భవాని, మణి, లక్ష్మి, శివ, భాను, మహేశ్వరి, అనిత భక్తులు పాల్గొన్నారు.



## భీమవరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే పులపర్తి






భీమవరం ఆగస్టు 15 శ్రీ చక్ర దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భీమవరంలోని పలు చోట్ల ఎమ్మెల్యే అంజిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. జనసేన పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఏరియా ప్రభుత్వాసుపత్రి, చినపేట, ఎంపిడివో, ఎఎంసి కార్యాలయం, వీరమ్మ పార్క్ సెంటర్ లోని ఆటో స్టాండ్, కోస్టల్ సిటీ సెంటర్, పాత బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ వద్ద ఎమ్మెల్యే అంజిబాబు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడారు. దేశ స్వతంత్రం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఫలితంగా స్వతంత్రం సాధించామని, భగత్ సింగ్ , సుభాష్ చంద్రబోస్ నినాదాలు ఆనాడు ప్రజలను కదిలించాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భీమవరం: ఆగస్ట్ 15, శ్రీ చక్రభీమవరం కలెక్టరేట్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు ప్రత్యేక వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకొని జిల్లాలో వివిధ శాఖలు సాధించిన ప్రగతి, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరులను ముందుగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను పూలమాల, దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ప్రపంచంలోనే

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**
**ఆర్థిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంత్రి పిలుపు**





అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం, ఇటువంటి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగం చేశారు, పోరాటాలు చేశారన్నారు. అలాంటి వారిలో మన తెలుగు బిడ్డ మన జిల్లా వాసి అల్లూరి సీతారామరాజు దగ్గర నుంచి ఉద్దరాజు రామరాజు, రుక్మిణి లక్ష్మీపతి, పసల అంజిలక్ష్మి ఇలాంటి ఎందరో త్యాగధనులతో కూడిన మన పశ్చిమగోదావరి జిల్లా స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారందరినీ గుర్తుకు చేసుకోవడం నా బాధ్యతగా భావిస్తూ స్వాతంత్రోద్యమ వీరులకు నమస్సుమాంజలి మరియు అధికారులకు నా నమస్కారాలు అందిస్తున్నానని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా అంటే మంచికి, మర్యాదలకు, ప్రశాంతతకు మారుపేరు అన్నారు. దాహం వేస్తుందని మంచినీళ్లు అడిగితే, చల్లని మజ్జిగ ఇచ్చి పంపించే మంచి సాంప్రదాయం ఉన్న జిల్లా మన పశ్చిమగోదావరి జిల్లా. 2014-19 నందు ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీలో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ స్టేషన్ లు కూడా అవసరం లేని జిల్లా అని కొనియాడారు. ఇటువంటి జిల్లా నుండి మంత్రిగా ప్రాతినిధ్యం వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కొత్తగా ఈ జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినదని, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ కార్యాలయముల నిర్మాణం వంటి అనేక పనులు చేయవలసిన అవసరం ఉందన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా మార్గదర్శి- బంగారు కుటుంబం నినాదంతో పి 4 కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామన్నారు. సంపన్న కుటుంబాలు అట్టడుగు ఉన్న పేద వర్గాలకు చేయూతనివ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2021 మంది మార్గదర్శిలు రిజిస్టర్ చేసుకొని 49,951 బంగారు కుటుంబాలలో 37,128 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారుపోలీసు రక్షక దళాలు, ఎన్సిసి క్యాడెట్లు, స్కౌట్ విద్యార్థులు చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందన తదితర అధికారిక ప్రక్రియల నడుమ స్వాతంత్ర్య వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. ఈ వేడుకలలో స్వాతంత్ర్య సమర యోధులు, ప్రజా ప్రతినిధులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, పాత్రికేయులు, విద్యార్థులు ఈ వేడుకలలో ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు.ప్రశంసా పత్రాలను ప్రధానం చేసిన మంత్రిరాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వచ్ఛంద సంస్థలకు, సాంస్కృతిక బృందాలకు మంత్రి అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ అడిషనల్ ఎస్పీ యు.భీమారావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న విజయనగరం

### జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక చర్యలు
### స్వాతంతంత్ర్య వేడుకల్లో మంత్రి శ్రీనివాస్

విజయనగరం,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి శ్రీనివాస్ తమ స్వాతంత్య్ర దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ఒనగూరే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ రోజు నుంచే స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. విజయనగరంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్ స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు తమ స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని వినిపించారు. పోలీసుల కవాతును, డాగ్‌షో ను తిలకించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలను, అగ్నిమాపక శాఖ విన్యాసాలను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను సందర్శించి, ఉపకరణాలను పంపిణీ చేశారు. అన్న క్యాంటీ-న్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు.

# మహిళా సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత

**స్త్రీ శక్తి - ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్.**

రామచంద్రపురం, ఆగస్టు 15( శ్రీచక్ర) రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తూ చా తప్పకుండా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ఆర్టీసీ బస్సులో ఎక్కి మహిళా మణులతో ముచ్చటించారు. వారితో ప్రయాణం చేస్తూ కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మంత్రి సుభాష్ తో మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యం అని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే పింఛన్లు పెంపు, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను విజయవంతంగా అమలు చేసామని గుర్తు చేశారు. మహిళా భద్రతకు, వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.4,332 కోట్లు కేటాయించి మహిళా లోకం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని వెల్లడి చేశామన్నారు. అలాగే 16,437 డీఎస్సీ నియామకాలు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని, రాష్ట్రంలో 1.50 లక్షల మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణా మరియు పంపిణీ చేపట్టామన్నారు.మరో 1.43 లక్షల మంది మహిళలకు రూ.1876 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇచ్చి వారి ఆర్థిక పరిపుష్టికి చేయూత అందించామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గత వైసీపీ వల్ల ప్రజలకు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసామని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5 రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్నమన్నారు.స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి ఏడాదికి రూ.1,942 ఓట్లు వెచ్చించామన్నారు. ఆధార్,ఓటర్ ఐడి, రేషన్ కార్డ్ ఇలా.. గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్స్ కూడా ఈ పథకం ఉపయోగించుకోవచ్చు నన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు . 11,442 బస్సులుంటే వాటిలో 8458 బస్సులు మహిళలకు ఉచితంగా అవకాశం కల్పించామన్నారు.









సుమారు 74 శాతం బస్సులు ఈ పథకం కింద ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వరద ఉద్ధృతికి 65కు చేరిన మృతుల సంఖ్య.. శిథిలాల కింద ఇంకెందరో..!

జమ్ముకశ్మీర్‌లోని కిష్త్‌వర్‌లో బీభత్సం సృష్టించిన వర్షం భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. వరద ఉద్ధృతికి వందలాది మంది కొట్టుకుపోగా పలు ఇండ్లు నేలమట్టం అయ్యాయి. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆ రాష్ట్ర మంత్రి జావేద్ దార్ మృతుల సంఖ్య 60 దాటిందని వెల్లడించారు.రెండు రోజుల క్రితం మచైల్ మాతా యాత్ర మార్గంలో సంభవించిన 'ఫ్లాష్ ఫ్లడ్స్' కారణంగా శుక్రవారం 65 మంది మరణించారని తెలిపారు. అయితే.. శిధిలాల కింద మరికొంతమంది మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉందని ఎన్డీఆర్ఎఫ్ దళాలు భావిస్తున్నాయి. గల్లంతైన వారి ఆచూకీ గురువారం రాత్రి నుంచి సహాయక చర్యలు



కొనసాగుతున్నాయి. ఇప్పటివరకూ తీవ్రగాయాలతో బాధపడుతున్న167 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి ఈ బృందాలు.'క్లౌడ్ బరస్ట్' కారణంగా ఊహించని ఉప్పెనను ఎదుర్కొంటున్న జమ్ము కశ్మీర్‌కు కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, గవర్నర్ మనోజ్ సిన్హాతో మాట్లాడిన మోడీ పరిస్థితిని ఆరా తీశారు. సీఎం అబ్దుల్లా మాట్లాడుతూ.. తాను వరద తీవ్రతకు దెబ్బతిన్న కిష్త్‌వర్‌లోని చొసిటి ప్రాంతానికి వెళ్లి.. అక్కడ సహాయ చర్యలను పరిశీలిస్తానని వెల్లడించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ధోనీ అలా చేశాడు.. ఆ నిర్ణయం తీసుకుంటే సచిన్ ఆపాడు: సెహ్వాగ్



వీరేంద్ర సెహ్వాగ్ పేరు వినగానే ఆయన డాషింగ్ బ్యాటింగ్ గుర్తుకు వస్తుంది. ప్రత్యర్థి బౌలర్ ఎవరైనా సరే.. మొదటి బంతికే బౌండరీ బాదడం సెహ్వాగ్ నైజం. అయితే ఎంతటి క్రికెటర్ అయినా ఏదో ఒక దశలో ఫామ్ కోల్పోతాడు. కానీ, ఆ దశ నుంచి బయటపడి తిరిగి ఫామ్ సంపాదించుకుంటేనే గొప్ప ప్లేయర్ అనిపించుకుంటాడు. అలాంటి పరిస్థితే సెహ్వాగ్‌కి కూడా ఎదురైంది. 2011 ప్రపంచకప్ విజేతగా నిలిచిన జట్టులో సెహ్వాగ్ కూడా ఉన్నారు. కానీ, దానికి మూడేళ్ల ముందే సెహ్వాగ్ వన్డేల నుంచి రిటైర్ అవుదామని అనుకున్నారట. కానీ, భారత క్రికెట్ దిగ్గజం, సెహ్వాగ్‌కి అత్యంత సన్నిహితుడైన సచిన్ టెండూల్కర్ అప్పుడు సెహ్వాగ్‌ని ఆపారట. ఈ విషయాన్ని సెహ్వాగ్ తాజాగా వెల్లడించారు. 2007-08 ఆస్ట్రేలియా, శ్రీలంక ట్రై సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లు ఆడినప్పటికీ.. ఆ తర్వాత అప్పటి కెప్టెన్ ధోనీ తుది జట్టులో తనకు అవకాశం ఇవ్వలేదని సెహ్వాగ్(ఎతితీవనిటవతీ ౹ావప్త్రలిజీణ) తెలిపారు. దీంతో ఫైనల్ జట్టులో ఛాన్స్ రాకుంటే.. ఇక వన్డేల్లో కొనసాగడం వృథా అని భావించానని.. కానీ, ఆ విషయం సచిన్ దృష్టికి తీసుకెళ్లి.. రిటైర్ అవుదామని అనుకుంటున్నట్లు చెప్పానని అన్నారు. అప్పుడు సచిన్ "వద్దు నాకు 1999-2000 సీజన్‌లో ఇలాంటి పరిస్థితే వచ్చింది. క్రికెట్ వదిలేద్దామని అనుకున్నా. కానీ, ఆ దశ వచ్చి వెళ్లిపోయింది. ఇప్పుడు నీకు అదే దశ నడుస్తోంది.. వెళ్లిపోతుంది కూడా. భావోద్వేగంతో నిర్ణయం తీసుకోవద్దు" అని చెప్పారని పేర్కొన్నారు. దీంతో సెహ్వాగ్ తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు కృషి చేశారట. తద్వారా ప్రపంచకప్‌లో ఆడే అవకాశం దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

## ధోనీ వల్లే నా కెరీర్ నాశనం: ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ నాశనమైందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. మెరుగైన ప్రదర్శన చేసినా జట్టు నుంచి తప్పించాడని ఆరోపించాడు. జట్టులో ప్రధాన పేసర్‌గా.. పేస్ ఆల్‌రౌండర్‌గా వెలుగొందిన ఇర్ఫాన్ పఠాన్ 2009లో ఉన్నట్టుండి జట్టుకు దూరమయ్యాడు. భారత్ తరఫున చివరి మ్యాచ్‌ను ఇర్ఫాన్ పఠాన్ 2012 అక్టోబర్‌లో ఆడాడు. ఆ తర్వాత మళ్లీ జట్టులోకి రాలేకపోయిన అతను.. 2020లో రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్‌కు సంబంధించి సంచలన విషయాలను వెల్లడించాడు. ధోనీ కారణంగానే భారత జట్టులో చోటు దక్కలేదని అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ పరోక్షంగా చెప్పాడని తెలిపాడు. కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు.



'శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా. కేవలం 27-28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు. ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు. ఈ విషయం గురించి నేను అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగాను. నన్ను పక్కనపెట్టడానికి గల కారణం ఏంటని ప్రశ్నించాను. కిర్‌స్టెన్ నాకు రెండు కారణాలు చెప్పారు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవని చెప్పిన ఆయన.. తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే అని వెల్లడించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు. రెండో కారణంగా.. ఏడో స్థానంలో జట్టుకు ఒక బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కావాలని జట్టు భావిస్తుందని తెలిపాడు. నా సోదరుడు యూసఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్. నేను బౌలింగ్ ఆల్‌రౌండర్. జట్టులో ఒకరికే స్థానం ఉందని వారు భావించారు. తుది జట్టు ఎంపికలో కెప్టెన్‌దే తుది నిర్ణయం. ఇక ధోనీ తీసుకున్న నిర్ణయం సరైనదా? కాదా? నేను చెప్పాలనుకోవడం లేదు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

## ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా: వీరేంద్ర సెహ్వాగ్

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై వచ్చిన కోపంతో మూడేళ్ల ముందే వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నానని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తెలిపాడు. కానీ క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనను అడ్డుకున్నాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఆ రోజు సచిన్ మాట వినికపోయి ఉంటే వరల్డ్ కప్ కల నెరవేరకుండానే మిగిలిపోయిందన్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌కు మారు పేరు అయినా సెహ్వాగ్ 2007- 2008లో ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డాడు. వరుసగా విఫలమవ్వడంతో అప్పటి కెప్టెన్ ధోనీ.. సెహ్వాగ్‌ను తుది జట్టులో నుంచి తప్పించాడు. ఆ సమయంలో సీనియర్ ఆటగాళ్లంతా ధోనీకి వ్యతిరేకంగా ఉన్నారని ప్రచారం జరిగింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని సెహ్వాగ్ పంచుకున్నాడు. '2007-2008లో ఆస్ట్రేలియా, శ్రీలంకతో జరిగిన ట్రై సిరీస్‌లో తొలి మ్యాచ్‌లు ఆడా. ఆశించిన రీతిలో రాణించలేకపోయాను. దాంతో అప్పటి కెప్టెన్ ధోనీ తుది జట్టులో నాకు అవకాశం ఇవ్వలేదు. తుది జట్టులో లేకపోతే వన్డేలు ఆడటం అనవసరమని భావించా. ఇదే విషయాన్ని సచిన్‌కు చెప్పా. వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నానని చెప్పా. అప్పుడు సచిన్ వద్దని చెప్పాడు. తాను కూడా 1999-2000 సీజన్‌లో ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొన్నానని, రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నానని చెప్పాడు. ఆ తర్వాత పరిస్థితులు చక్కదబడ్డాయని, నువ్వు కూడా ఇదే దశలో ఉన్నావని, భావోద్వేగంగా ఏ నిర్ణయం తీసుకోవద్దని చెప్పాడు. మరో రెండు సిరీస్‌లు వేచి చూడాలన్నాడు. అంతా మంచే జరుగుతుందని భరోసా ఇచ్చాడు. ఆ మాటలతో నా నిర్ణయం మార్చుకున్న నేను.. నా ఫామ్‌పై దృష్టి పెట్టా. ప్రపంచకప్ ఆడే అవకాశాన్ని దక్కించుకున్నా.'అని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. తన కొడుక్కి కూడా ఒత్తిడిని మైండ్‌లోకి తీసుకోవద్దని చెబుతానని తెలిపాడు. 'క్రికెట్‌లో ఒత్తిడి అనేది సహజం. దాన్ని ఎప్పుడూ మైండ్‌లోకి తీసుకోవద్దని నా కొడుకు ఆర్యకు చెప్పా. రంజీ ట్రోఫీ అయినా.. టీమిండియా ఆడేటప్పుడైనా ఇదే వర్తిస్తుంది.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సెహ్వాగ్ కుమారులు ఇద్దరు ఆర్యవీర్, వేదాంత్ సెహ్వాగ్‌లు ఢిల్లీ తరఫున ఏజ్ క్రికెట్ ఆడుతున్నారు. ధోనీ నాయకత్వంలోనే టీమిండియా వన్డే ప్రపంచకప్ 2011 గెలిచిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ వీరేంద్ర సెహ్వాగ్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడి 380 పరుగులు సాధించాడు. భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన సచిన్(482), గౌతం గంభీర్(393) తర్వాత మూడో బ్యాటర్‌గా సెహ్వాగ్ నిలిచాడు. బంగ్లాదేశ్‌పై తొలి మ్యాచ్‌లో భారీ శతకం(175) బాదిన సెహ్వాగ్.. సెమీఫైనల్లో పాక్‌పై 38 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.



## భారత్ సంచలన విజయం.. ఆసీస్‌పై ప్రతీకారం తీర్చుకుంది..



బ్రిస్బేన్: భారత్ ఎ మహిళల జట్టు (ఎనిటతిజీ ం) ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఆతిథ్య జట్టుతో జరిగిన టి-20 సిరీస్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలవకపోవడంతో ఆసీస్ ఆ సిరీస్‌ను వైట్ వాష్ చేసింది. అయితే అందుకు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడు వన్డేల సిరీస్‌ని ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. బ్రిస్బేన్ వేదికగా ఈ రోజు (ఆగస్టు 15) జరిగిన రెండో వన్డేలో భారత్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతకు ముందే జరిగిన తొలి వన్డేలోనూ ఇదే తరహాలో గెలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటింగ్‌లో అలైసా హీలీ 91, కిమ్ గార్త్ 41 పరుగులతో మెరిశారు. భారత బౌలింగ్‌లో మిన్ను మణి 3, సైమా ఠాకోర్ 2 వికెట్లు తీయగా.. రాధా యాదవ్, టైటాస్ సాధు, ప్రేమా రావత్, తనుజా కన్వర్ తలో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ (ఎనిటతిజీ ం) ఇన్నింగ్స్‌లో ఒక బంతి మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేధించింది. యస్తికా భాటియా (66), కెప్టెన్ రాధా యాదవ్ (60) అర్ధ శతకాలతో రాణించారు. అయితే 193 పరుగుల వద్దే భారత్ 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో తనూజా కన్వర్ (50), ప్రేమా రావత్ (32 నాటౌట్) పోరాడి భారత్‌కు విజయం అందించారు. దీంతో భారత్ సిరీస్‌ని 2-0 తేడాతో కైవసం చేసుకుంది. మూడో వన్డే ఇదే వేదికగా ఆగస్టు 17న జరగనుంది.

## ధోనీ, రోహిత్ కాదు.. నేను చూసిన అత్యుత్త కెప్టెన్ అతనే: రవి శాస్త్రి

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ప్రశంసల జల్లు కురిపించాడు. తాను చూసిన అత్యుత్తమ కెప్టెన్, బ్యాటర్ విరాట్ కోహ్లీనేనని తెలిపాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా కోహ్లీ అద్భుతాలు చేశాడని కొనియాడాడు. ధోనీ తర్వాత టీమిండియాను ముందుకు తీసుకెళ్లడంతో కోహ్లీదే కీలక పాత్ర అని చెప్పాడు. ఒక్క ఐసీసీ టైటిల్ గెలవకపోయినా.. సారథిగా విరాట్ కోహ్లీ అసాధారణ విజయాలు అందించాడని గుర్తు చేశాడు. విరాట్ కోహ్లీ సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరి తృటిలో టైటిల్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక విజయాలు అందించిన భారత కెప్టెన్‌గా కోహ్లీ చరిత్రకెక్కాడు. అయితే అతని కెప్టెన్సీలో ఐసీసీ టైటిల్ గెలవకపోవడం లోటుగా మిగిలింది. ఈ కారణంతోనే సారథ్య బాధ్యతల నుంచి కోహ్లీ తప్పుకోగా.. రోహిత్ శర్మ కెప్టెన్‌గా టీ20 ప్రపంచకప్ 2024తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్ అందించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లీ గురించి మాట్లాడిన రవి శాస్త్రి అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటర్‌గా.. కెప్టెన్‌గా అద్భుతాలు చేశాడు. టీమిండియాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాడు. టెస్ట్ ఫార్మాట్ ఐదేళ్ల పాటు టీమిండియా వరల్డ్ నెంబర్ వన్ జట్టుగా ఉందంటే దానికి కోహ్లీ పట్టుదలే కారణం. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ పర్యటనల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. నేను చూసి అద్భుత సారథుల్లో కోహ్లీ ఒకడు. కోహ్లీతో కలిసి జట్టును నడిపించే అవకాశం నాకువచ్చింది. ధోనీ తర్వాత టీమిండియాను ముందుకు తీసుకెళ్లడంలో కోహ్లీదే కీలక పాత్ర. బ్యాటర్‌గానూ ఆధిపత్యం చెలాయించే అతని సామర్థ్యం, దూకుడుగా ఉండటం, గెలవాలనే కసి, ఆటను ముందుకు తీసుకెళ్లాలనే కోరిక అసాధారణమైనవి. ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలవనంత మాత్రాన బాధ పడక్కర్లేదు. ఇక్కడ అదృష్టం కూడా కలిసి రావాల్సిన అవసరం ఉంది. ఐసీసీ టైటిల్ గెలిచే సత్తా మా జట్టుకు ఉన్నప్పటికీ మాకు కలిసి రాలేదు. అయినప్పటికీ మేం గొప్ప క్రికెట్ ఆడాం. హెడ్ కోచ్‌గా నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు. బెన్ స్టోక్స్‌కు ప్రత్యర్థిగా ఆడటం తనకు ఇష్టమని రవి శాస్త్రి తెలిపాడు. ఈ తరంలో ఏ ఆటగాళ్లతో కలిసి ఆడుతారనే ప్రశ్నకు శాస్త్రి ఈ విధంగా బదులిచ్చాడు. ' బెన్ స్టోక్స్‌కు వ్యతిరేకంగా ఆడేందుకు నేను ఇష్టపడతాను. అతను ప్రపంచ స్థాయి ఆల్-రౌండర్. అతనితో పాటు చాలా మంది క్రికెటర్లు ఉన్నారు. మీరు ఆస్ట్రేలియా బౌలింగ్ యూనిట్‌ను చూస్తే - కమిన్స్, హాజిల్‌వుడ్, నాథన్ లయన్. నేను వారితో కలిసి ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా ఆడి ఉండేవాడిని.'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు.



## అంత బలుపెందుకు?.. పాకిస్థాన్ ఆటగాడి తలపొగరు

సాధారణంగా క్రికెట్ మ్యాచ్‌లలో జట్టు సభ్యులు కలిసికట్టుగా ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ఆడతారు. కానీ పాకిస్థాన్ ఆటగాళ్లు మాత్రం ఎప్పుడూ తమదైన ప్రత్యేకత చాటుకుంటూ ఉంటారు. బంగ్లాదేశ్ ఏ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఇదే జరిగింది. వికెట్ కోల్పోకుండా మంచి స్కోరు సాధిస్తున్న సమయంలో ఓపెనర్లు మహ్మద్ నఫే, యాసిర్ ఖాన్ కలిసి తమ జట్టుకు ఒక అరుదైన రనౌట్ బహుమతిని అందించారు. గురువారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ షాహీన్స్ జట్టు బంగ్లాదేశ్ ఏ జట్టుపై 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ షాహీన్స్ జట్టు 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 227 పరుగులు చేయగా.. దానికి బదులుగా బంగ్లాదేశ్ 'ఏ' జట్టు 16.5 ఓవర్లలో అన్ని విరెట్లు కోల్పోయి 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. మ్యాచ్ సమయంలో పాకిస్థాన్ బ్యాటర్ల మధ్య ఒక పెద్ద అపార్థం చోటుచేసుకుంది. పాకిస్థాన్ షాహీన్స్ ఓపెనర్లు మహ్మద్ నఫే, యాసిర్ ఖాన్ మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. దీనికి సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని డార్విన్ టీఐఓ స్టేడియంలో బంగ్లాదేశ్ 'ఏ'తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు మహ్మద్ నఫే, యాసిర్ ఖాన్ మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. 11 ఓవర్ల వరకు పాకిస్థాన్ జట్టు వికెట్ నష్టపోకుండా 110 పరుగులు చేసింది. 12వ ఓవర్ మొదటి బంతికి మహ్మద్ నఫే బౌలర్ చౌదరి బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. కానీ బంతి ప్యాడ్‌కు తగిలి అక్కడే ఆగిపోయింది. యాసిర్ ఖాన్ నాన్-స్ట్రైక్ ఎండ్ నుంచి పరిగెత్తుకుంటూ మహ్మద్ నఫే దగ్గరికి వచ్చాడు. ఇద్దరు బ్యాటర్లు ఎదురుగా నిలబడ్డారు. ఆ తర్వాత యాసిర్ వెనక్కి వెళ్ళడానికి ప్రయత్నించాడు, కానీ అప్పటికే చాలా ఆలస్యం అయింది. బంగ్లాదేశ్ వికెట్ కీపర్ బంతిని పట్టుకొని బౌలర్‌కు ఇచ్చాడు. బౌలర్ బెయిల్స్ పడగొట్టాడు. రనౌట్ కావడంతో యాసిర్ చాలా కోపం తెచ్చుకున్నాడు. యాసిర్ పిచ్ పైనే తన బ్యాట్‌ను విసిరేసి, తన సహచరుడితో గట్టిగా వాగ్వాదం చేస్తూ కనిపించాడు. ఈ సందర్భంగా అతను బూతులు కూడా తిట్టాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్లిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది.






# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ...రజనీకాంత్

### విలనిజం పండించిన అక్కినేనినాగార్జున
### కథ కన్నా ..కథనంతో సాగించిన తీరు అద్భుతం




రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమీర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లిగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిథులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృథా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్ధం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్ధంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్సలెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉద్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

### హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్




ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్‌; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి.



# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

### నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**